





అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 28 నవంబర్ 2025 పేజీలు : 04


# వాస్తవాలు మాట్లాడితే మేయర్ పదవి నుండి దించేస్తా అంటావా

- ఒక్క ముస్లింకు అయినా పదవి ఇప్పించావా
- ఎమ్మెల్యే దగ్గుపాటి పై మేయర్ మహమ్మద్ వసీం విమర్శలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ వసీం

**అనంతపురం సిటీ, నవంబర్ 27 ప్రభాతవార్త**

మీ అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలపై వాస్తవాలు మాట్లాడితే మేయర్ పదవి నుండి తనను దించుతా అని అంటావా నీకు చేతనైతే తనను పదవి నుండి దించాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీరుపై మేయర్ మహమ్మద్ వసీం మండిపడ్డారు.జిల్లా వైసీపీ కార్యాలయంలో గురువారం నగర మేయర్ మహమ్మద్ వసీం విలేకరులతో మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేతనైతే తనను మేయర్ పదవి నుండి దించాలని సవాల్ విసిరారు.గతంలోనే మాపార్టీ వారితో కుమ్మక్కు అయ్యి తనను దించాలని చూశారని,అతని చేతకాని తనంతో వారి పార్టీ నేతల నుండి చివాట్లు తిన్నా బుద్ధి రాలేదన్నారు.తనకు మేయర్ పదవి నీవు ఇవ్వలేదని గుర్తించుకోవాలన్నారు.నగరంలో 48 స్థానాలు వైసీపీ గెలిచి కార్పొరేటర్ల మద్దతుతో నేను మేయర్ అయ్యానన్నారు.అదే విధంగా తన డివిజన్ పరిధిలో రూ2.49 కోట్ల అభిరుద్ధి పనులు చేశానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు.తన డివిజన్ పరిధిలోనే కాదు అన్ని డివిజన్ల పరిధిలోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మీ వైఫల్యం వల్ల పారిశుధ్యం అధ్వాన్నంగా తయారు అయ్యిందని కనీసం ఎంహెచ్ఓ ను కూడా తీసుకురాలేక పోయారని ఆయన విమర్శించారు.తనకు కానీ,మా కార్పొరేటర్లకు కానీ పనులు చేయొద్దని అధికారులకు ఎమ్మెల్యే చెప్పింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు.నగరంలో గతంలోను తిరిగాను,మీ ప్రభుత్వం వచ్చాక కూడా తిరిగానని నీవు ఇక్కడ ఉంటే తెలుస్తుందన్నారు.ప్రతి వారం విజయవాడ వెళ్లి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ను కలుస్తున్నానని చెపుతూ వీకెండ్ ఎమ్మెల్ అని మీరే ఒప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.18 నెలలలో పైసా తీసుకొచ్చారా అని ప్రతిసారి కంపోస్ట్ యార్డ్,ప్రోటాక్షన్ వాల్,అండర్ గ్రౌండ్ లకు అర్జీలు ఇచ్చానంటున్నారని ఎన్ని సార్లు అర్జీలు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా పందుల సమస్య ఎప్పుడూ ఉంటుందని మీరు 18 నెలల కాలంలో పందుల సమస్యకు ఏ ప్రయత్నం చేశారని,మంచి నీకు చెడు మాకా అన్నారు.అదే విధంగా తనకు సిగ్గులేదా అంటున్నారని ముస్లిం మైనారిటీలు అంటే నీకు అంత చులకనా అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. వైసీపీ హయాంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, నాటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనంతపురంలో మేయర్ గా,మార్కెట్ యార్డ్ చైర్మన్ గా,వక్స్ బోర్డ్ అధ్యక్షులుగా,ఉర్దూ అకాడమీ చైర్మన్ గా మైనార్టీలకు అవకాశం కల్పించారని 18 నెలలలో ఒక్క పదవి అయినా మైనార్టీలకు ఇప్పించావా అని ప్రశ్నించారు.అదే విధంగా నగరంలో సోషల్ మీడియా మేధావులంటూ కొందరు ఎమ్మెల్యే మెప్పుకోసం ఎక్కడ చెత్త ఉంటే అక్కడ వీడియో లు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సమావేశంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, కమల్ భూషణ్,రహంతుల్లా, వైసీపీ నాయకులు రామచంద్ర,కుళ్ళాయి స్వామి,రియాజ్ ,కోనా రాజారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల్ని ఫోన్ ద్వారా పరిష్కరించుకోండి

**శ్రీ సత్య సాయి జిల్లా నవంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి :**

శ్రీసత్యసాయి జిల్లాలో విద్యుత్ సరఫరాకు సంబంధించి అన్ని సమస్యలను ఫోన్ ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఇ కొమ్ము సంపత్ కుమార్ తెలియజేశారు. ప్రతివారం రెండు రోజులపాటు వినియోగదారులకు ఫోన్ ద్వారా అందుబాటులో ఉన్నట్టు ఆయన తెలిపారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం ఉదయం 10:30 నుండి 11:30 నిమిషాల వరకు వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను ఫోన్ ద్వారా తెలియపరచి, తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. డిసెంబర్ 2వ తేదీ మంగళవారం నుండి ఈ కార్యక్రమం మొదలవుతున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు ఫోన్ ద్వారా అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంతో పాటు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో విద్యుత్ శాఖ పరంగా పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి సమస్యల తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.



వివరాలు తెలుపుతున్న ఎస్.ఇ. సంపత్ కుమార్

# వా(ర్త)ర్తే వాస్తవంతో...జిల్లా, మండల ఆఫీసర్లు అవుట్..!!

- గోరంట్ల గిరిజన హాస్టల్లో ఫుడ్ పాయిజన్‌పై వరుస కథనాలు
- జిల్లా గిరిజన సంక్షేమాధికారి మోహన్‌రామ్‌ను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు, గోరంట్ల ప్రిన్సిపాల్‌కు బాధ్యతలు తొలగింపు




ప్రభాతవార్తలో ప్రచురితమైన ప్రత్యేక కథనం

**వార్త ప్రభావం**

**గోరంట్ల, నవంబర్ 27 ప్రభాతవార్త**

గిరిజన సంక్షేమ హాస్టల్లో వాచ్‌మెన్ వంట మాస్టర్‌గా మారి ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ఆసుపత్రి పాలైన ఘటనపై ప్రభాతవార్తలో వరుస కథనాలు వెలువడిన నేపథ్యంలో ఆ వార్త వాస్తవాలుగా భావించిన ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు జిల్లా అధికారులు అధికారులపై వేటు వేసిన సంఘటన చోటుచేసుకుంది. ఈనెల 25న గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి తీవ్ర అస్వస్థకు గురై ఆసుపత్రిలో చేరిన నేపథ్యంలో వాస్తవాలతో కూడిన వార్తలను ప్రభాతవార్త ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై మంత్రి సవితమ్మ తీవ్ర స్థాయిలో స్పందిస్తూ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందే విధంగా ఆదేశాలు జారీ చేస్తూ మరోవైపు శాఖాపరమైన చర్యలకు మంత్రి ఆదేశించిన నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. విచారణ అధికారులు హాస్టల్లో వాస్తవ పరిస్థితులను విద్యార్థులతో అడిగి తెలుసుకుని అక్కడ నెలకొన్న పరిస్థితులను గమనించి సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు పంపడంతో స్పందించిన ప్రభుత్వం జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మోహన్‌రామ్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే గోరంట్ల గురుకుల పాఠశాలకు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న అధికారిని బాధ్యతల నుంచి తొలగించి ఆ పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా మరొకరికి బాధ్యతలు అప్పగింత వంటి పరిణామాలు వేగవంతంగా చోటుచేసుకున్నాయి. ఏది ఏమైనా ప్రభాతవార్త గిరిజన విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై వాస్తవ విషయాలు ప్రచురించడంతో ప్రభుత్వ యంత్రాంగం చర్యలకు ఉపక్రమించడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.



విచారణలో పాల్గొన్న అధికారుల బృందం (ఫైల్‌ఫోటో)

# జిల్లా కలెక్టర్లతో సిఎస్ వీడియో సమావేశం

- సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టి పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి
- సానుకూల ప్రజా దృక్పథం మెరుగయ్యేలా అధికారుల పని తీరు ఉండాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 27 ప్రభాతవార్త**

ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం వరి ధాన్యం సేకరణ, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, రియల్ టైమ్ గవర్నెన్స్, సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు తదితర అంశాలపై వీడియో సమావేశం ద్వారా సంబంధిత కార్యదర్శులు, ఉన్నతాది .కారులతో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. వీడియో సమావేశం అనంతరం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సానుకూల ప్రజా అవగాహనకు సంబంధించి మహిళల పట్ల క్రైమ్ తగ్గించడంపై, పారిశుద్యం, అన్న క్యాంటీన్ల నిర్వహణలో మరింత పురోగతి తీసుకు రావాలన్నారు. ఆర్టీజీఎస్ లెన్స్ నుండి మాత్రమే సమీక్షలు జరగనున్న నేపథ్యంలో కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పక్కాగా అప్లోడ్ ఉండాలని, ఏజెంట్ స్పేస్ డాక్యుమెంట్ల అప్లోడ్ నందు మరింత పురోగతి, డేటా వినియోగం ఉండాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో రక్షిత త్రాగునీరు అందుబాటులో ఉండేలా ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు, నిర్వహణతో పనిచేసేలా చూడాలని, టాయిలెట్లు నిర్వహణ సక్రమంగా రన్నింగ్ ఉండాలని, వంటగదిలో శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పక్కాగా ఉండాలని, పిల్లల ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేపట్టాలని, వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హాస్టళ్లు, గురుకుల పాఠశాలల పర్యవేక్షణ కొరకు అందుబాటులో పూర్తిగా ఏదైతే యాప్ రానున్నదో దాని ద్వారా మరింత పక్కాగా సంక్షేమ వసతి, గురుకుల పాఠశాలలను పర్యవేక్షణకు అవకాశం ఉంటుందన్నారు. మంజూరైన టాయిలెట్ల నిర్మాణంలో పురోగతి ఉండాలని, ఎలాంటి ఫుడ్ పాయిజన్, డయేరియా సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో డిఎండబ్ల్యుఓ రామ సుబ్బారెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, డిఎస్పీ మహబూబ్ భాష, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, ఈఈ షాకిర్ పాల్గొన్నారు



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

# వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారం, నీరు, పారిశుద్ధం ఉండాలి

- మున్సిపాలిటీలలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ చేయాలి - జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్





వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం, నీరు, పారిశుద్ధం పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీ సచివాలయం లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ప్రజా సానుకూల అవగాహన, డాక్యుమెంట్స్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, ఆర్టిజిఎస్, స్వామిత్వ, సంక్షేమ మరియు గురుకుల వసతి గృహాలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పుట్టపర్తి కలెక్టరేట్లోని వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.విసి అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలపై ఎంతో శ్రద్ధ చూపుతోందని, వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం, నీరు, పారిశుద్ధం బాగా ఉండేలా అధికారులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లా నందలి మున్సిపాలిటీలలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ చేయాలన్నారు. ఆరోగ్యానికి హానికరమైన గంజాయి, మత్తు లాంటి డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేలా అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. జిల్లాలోని కళాశాలలు పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి విద్యా సంస్థలో మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని, ఇందుకు పోలీసు, ఎక్సైజ్, విద్యాశాఖ అధికారులు సమన్వయంగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజాసానుకుల అవగాహనను పెంచేందుకు కూడా ఆయా శాఖల అధికారులు నిర్దేశిత లక్ష్యం మేరకు పనిచేయాలని సూచించారు. అనంతరం డాక్యుమెంట్స్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, ఆర్టిజిఎస్, స్వామిత్వ కార్యక్రమాలు అమలుపై కూడా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలమైన వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయ భవనం..!



శిథిలమైన ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయ భవనం

- పైకప్పు నుండి ఊడిపడుతున్న సిమెంటు పెచ్చులు
- బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు
- సంవత్సరాలు గడుస్తున్నా మరమ్మతులకు నిధులులేని దుస్థితి
- నిత్యం కార్యాలయంలో కనిపిస్తున్న పాములు, విషకీటకాలు

**ఉరవకొండ, నవంబరు 27 ప్రభాతవార్త**

***ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయ భవన సముదాయం శిథిలావస్థకు చేరుకుంది. కార్యాలయంలోని ప్రతి గది పైకప్పు నుండి నిత్యం సిమెంటు పెచ్చులు ఊడిపడుతున్నాయి. గత్యంతరంలేని పరిస్థితుల్లో ఉద్యోగులు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. యార్డు కార్యదర్శి గదిలోకి అడుగుపెట్టడానికి కూడా వీలులేని విధంగా గది పాడైంది. సిబ్బంది గదుల విషయానికొస్తే ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా సిమెంటు పెచ్చులూడి తలమీద పడే పరిస్థితులు అక్కడ కనిపిస్తున్నాయి. దీనికి తోడు యార్డులో ఇటీవలి కాలంలో పాముల సంచారం అధికంకాగా అవికాస్త కార్యాలయంలోకి వస్తుండటంతో సిబ్బంది భయాందోళనలకు గురవుతున్నారు.***

**వివరాల్లోకి వెళితే...**

ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ యార్డు భవన సముదాయం దాదాపు 3 దశాబ్దాల క్రితం నిర్మించినట్లు తెలుస్తోంది. అయితే నాటి నుండి నేటి వరకు భవనాలకు అప్పుడప్పుడు రంగులు వేయడం మినహా మరమ్మతులు జరిగిన దాఖలాలు కానరావడంలేదు. దీంతో ఆలనా పాలనాలేక భవనాలు కాస్త శిథిలావస్థకు చేరుకున్నాయి. కార్యాలయంలోని అన్ని గదుల పైకప్పులు పూర్తిగా శిథిలమై ఇనుమ కడ్డీలు దర్శనమిస్తున్నాయి. సిమెంటు పెచ్చులూడి పడుతుండటంతో యార్డు కార్యదర్శి తన ఛాంబర్‌ను సమావేశ భవనంలోకి మార్చు కున్నారు. సిబ్బంది గది పరిస్థితి కూడా అదేకాగా ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూనే విధులు నిర్వహిస్తున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా శిథిలమైన భవనాల మరమ్మతులకు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు కాకపోవడంతో భవనాలు మరింత పాడుతునా న్నయి. ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు కార్యాలయ భవనం వెనుకవైపునగల ప్రహరి గోడ సైతం కూలి పోవడం విశేషం. కూటమి ప్రభుత్వం ఇటీవల కాలంలో మార్కెట్ యార్డు లకు నూతన కమిటీలను ఏర్పాటు చేస్తుండగా శిథిలమైన భవనాల మరమ్మతులకు కూడా నిధులు మంజూరు చేయాల్సి న అవసరం ఎంతైనా ఉంది.



పైకప్పు పెచ్చులూడుతున్నా బిక్కుబిక్కుమంటూ పనిచేస్తున్న సిబ్బంది



మార్కెట్ యార్డు కార్యదర్శి గది పైకప్పు దుస్థితి

**నిధుల కోసం ప్రతిపాదనలు పంపాం**

శిథిలమైన భవనాల మరమ్మతులు, కూలిపోయిన ప్రహరీ గోడ పునః నిర్మాణానికిగాను ఇదివరకే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యదర్శి నారాయణస్వామి 'ప్రభాతవార్త'కు తెలిపారు. నిధులు మంజూరు కాగానే మరమ్మతులు చేపడతామన్నారు.

# హాస్టల్స్...రెసిడెన్షియల్ స్కూల్స్.. పర్యవేక్షణకు హెచ్ పి టి ఎస్ యాప్...!

అన్ని సంక్షేమ శాఖలకు ఒకే యాప్ - అందులో రోజు, వారం, నెలవారీగా ఫోటోలు అప్లోడ్ చేయాలి
- ఇప్పటికే అన్ని హాస్టల్స్ వార్డెన్‌లు, ప్రిన్సిపాళ్లకు ఆదేశాలు జారీ

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త**

ప్రభుత్వ హాస్టల్స్‌ను, రెసిడెన్షియల్ స్కూల్స్‌ను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వము ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగానే ప్రత్యేకంగా హెచ్ పి టి ఎస్ యాప్ ను రూపొందించారు. అందులో రోజువారీగా, వారం వారీగా, నెలవారీగా ఫోటోలు అప్లోడ్ చేయాల్సి ఉంది. ఈ యాప్ లో వివరాలను క్రమం తప్పకుండా అప్లోడ్ చేయాలని సంక్షేమ శాఖల అధికారులు వార్డెన్లకు, ప్రిన్సిపాళ్ళకు ఆదేశాలు జారీ చేశారు.

అనంతపురం జిల్లాలో ఎస్సీ 50, బీసీ 55, ఎస్టీ 5, మైనార్టీ 2, వికలాంగుల 2 హాస్టల్స్ ఉన్నాయి. ఇందులో మూడో తరగతి నుండి డిగ్రీ, పీజీ వరకు వేలాది మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువుతున్నారు. అదే విధంగా అన్ని శాఖల రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కూడా వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ హాస్టల్స్‌ను, రెసిడెన్షియల్ బలోపేతం చేయడానికి అనేక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగానే హెచ్పిటిఎస్ ( హాస్టల్ పర్ఫామెన్స్ ట్రాకింగ్ సిస్టం) యాప్ ను తీసుకువచ్చింది. అందులో వార్డెన్, ప్రిన్సిపాల్స్ రోజువారీగా, వారం వారీగా, నెలవారీగా ఫోటోలు అప్లోడ్ చేయాల్సి ఉంది. ఈనెల 17వ తేదీ నుండి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయి. దీంతో అన్ని శాఖల అధికారులు కూడా వార్డెన్లకు, ప్రిన్సిపాల్స్‌కు ఆదేశాలు జారీ చేశారు.




**రోజువారీగా అప్లోడ్ చేయాల్సిన ఫోటోలు :**

వంటగది మరియు వంట సామాగ్రి శుభ్రంగా ఉన్నాయా?, ఫుడ్ క్వాలిటీగా ఉందా?,డైనింగ్ హాలు ఎలా ఉంది? అని వార్డెన్లు, ప్రిన్సిపాల్స్ స్థానికంగా వారి మొబైల్ ఫోన్ లోనే ప్రతిరోజు ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలి.

**వారానికి ఒక్కసారి అప్లోడ్ చేయాల్సిన ఫోటోలు :**

స్టోర్ రూమ్ ఎలా ఉంది?, క్యాంపస్ ఎలా ఉంది?, డ్రైనేజీ వెళ్తుందా?, వాటర్ ట్యాంకులు ఎలా ఉన్నాయి?, మరుగుదొడ్లు ఎలా ఉన్నాయి? అని తెలుసుకోవడానికి వారానికి ఒకసారి ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలి.

**నెలకు ఒకసారి అప్లోడ్ చేయాల్సిన ఫోటోలు :**

త్రాగునీరు టీడీఎస్ ఎలా ఉంది?, బాక్టీరియా కాలుష్యం ఎలా ఉంది?, వాటర్ ట్యాంక్ క్లీనింగ్ చేసారా?, లేదా?, వాటర్ ట్యాంక్ క్లోరినేషన్ చేసారా?, లేదా?, నీటి వనరుల పరిస్థితి ఏంటి?,టాయిలెట్స్ మరియు బాత్రూమ్స్ ఎలా ఉన్నాయి?, ఫ్లోరింగ్ ఎలా ఉంది?, రూఫ్ క్లీనింగ్ ఎలా ఉంది?, డోర్, కిటికీలు ఎలా ఉన్నాయి?, మెస్ లు ఎలా ఉన్నాయి?, విద్యుత్ పరికరాలు ఎలా ఉన్నాయి?, విద్యుత్ పరికరాల సేఫ్టీ ఎలా ఉంది? అని తెలుసుకోవడానికి నెలకు ఒకసారి వార్డెన్లు ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలి.

**అనుకోని ఘటనలు జరిగితే :**

హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఏదైనా అనుకోని ఘటనలు జరిగితే వెంటనే వాటిని ఫోటోలు తీసి అప్లో అప్లోడ్ చేయాలి. అప్పుడు సంబంధిత శాఖ అధికారులు దృష్టికి వెళ్తుంది. వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**స్థిరాస్తులు ఉంటే:**

ప్రభుత్వ హాస్టల్స్ కు, రెసిడెన్షియల్ స్కూల్స్‌కు సంబంధించి స్థిరాస్తులు ఉంటే వాటి ఫోటోలు కూడా తీసి యాప్ లో అప్లోడ్ చేయాలి.

# నాలుగు సంవత్సరాల బాలుడు దారుణహత్య

**తలుపుల,నవంబర్27, ప్రభాతవార్త**

బావ మీద కోపంతో మేనల్లుడిని హత్య చేసిన మేనమామ తలుపుల మండల పరిధిలోని ఓబులరెడ్డిపల్లి పంచాయతీలో గల గరికిపల్లి గ్రామంలో బావ మీద కోపంతో మేనల్లుడిని గొంతు నిలిమి హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రెండు రోజుల క్రితం అదృశ్యమైన బాలుడు హర్షవర్ధన్ (4) ఎన్ పి కుంట మండలం మరకముద్దిన్నె సమీపం అడవిలో శవమై కనిపించాడు. బాలుడి తల్లిదండ్రులు తమ కుమారుడు కనిపించలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తమదైన శైలిలో విచారణ చేపట్టగా బావ గంగాధర్ తనకు సహాయం చేయలేదని బాలుడిని హత్య చేసినట్లు పోలీసుల ఎదుట ప్రసాద్ ఒప్పుకున్నాడు. రెండు రోజుల క్రితం గరికిపల్లికి వచ్చిన ప్రసాద్ బాలుడిని మోటార్ బైక్ మీద తీసుకెళ్లినట్లు సమాచారం తెలియడంతో ప్రసాద్ ని పోలీసులు విచారించగా తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. ప్రసాద్ పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



హత్య చేసిన ప్రసాద్





హర్షవర్ధన్ ఫైల్ ఫోటో

అడవిలో హత్యకు గురైన బాలుడి మృతదేహం

## పంటసాగుపై రైతులకు అవగాహన

**హిందూపురం టౌన్ నవంబర్ 27 ప్రభాతవార్త**



అవగాహన కల్పిస్తున్న ఏవో సురేంద్రనాయక్

హిందూపురం మండలం సంతెబిద నూరు గ్రామంలో గురువారం మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక్ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా పంట సాగుపై ఇంటింటికి వెళ్లి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పట్టు పరిశ్రమశాఖ అధికారిని శోభారాణి, హిందూపురం సహాయ సంచాలకులు కృష్ణయ్య, పట్టు పరిశ్రమ సహాయ సంచాలకులు రాజు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డిమాండ్ ఆధారిత పంటల, సేంద్రీయ వ్యవసాయం నీటి భద్రత, యాంత్రికరణం, తదితర అంశాలపై రైతులకు వివరించారు. బావ మల్బరీ పంట సాగుపై విధివిధానాలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఆదిశేషు, వ్యవసాయ విస్తరణ అధికారి పుష్పలత, రైతు సేవా కేంద్రం సిబ్బంది చంద్రశేఖర్, రైతులు శ్రీరాములు, అంజనప్ప, తదితరులు పాల్గొన్నారు.

## జాతర సందర్భంగా వీధి దీపాలు వేయించిన సర్పంచ్

**బ్రహ్మసముద్రం నవంబర్ 27 ప్రభాతవార్త**


వీధి దీపాలు అమర్చుతున్న దృశ్యం

మండల పరిధి లోని సంతేకొండాప రం గ్రామ పంచా యతీ పరిధిలోని కోనాపురం సూగేపల్లి కొండాపురం .గ్రామల లో శ్రీ ఆరూఢచన్న మల్లప్ప స్వామి జాతర శుభ సందర్భంగాపాత వీధి దీపాలు తొలగించి వాటి స్థానములో కొత్తదీపాలు అమర్చడం జరిగినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జు న పంచాయతీ కార్యదర్శి అనిత గ్రామస్తులు అక్కన్న నల్లమల సోమశేఖర్ కరేగౌడ బాబు హరి గిరి తదితరులు పాల్గొన్నారు

## నేడు కంబదూరుకు రానున్న రైలు

**కంబదూరు, నవంబర్ 27, ప్రభాత వార్త**



కదిరిదేవరపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో సాధారణ ట్రాక్ పరిశీలన చేసేందుకు నేడు బళ్లారి నుంచి కంబదూరుకు మధ్యాహ్నం సమయంలో రైలు వచ్చే అవకాశం ఉన్నట్లు నైరుతి రైల్వే అధికారులు గురువారం మీడియాకు తెలిపారు. కావున కదిరిదేవరపల్లి, అండేపల్లి సమీపంలోని రైతులు, పశువుల కాపర్లు రైల్వే ట్రాక్ పైకి వెళ్లకూడదని రైల్వే అధికారులుసూచించారు. ఈవిషయాన్ని ప్రతిఒక్కరు గమనించాలని కోరారు.

## మానవ నిర్మిత విపత్తులపై ఎన్‌డిఆర్‌ఎఫ్ సభ్యులు విద్యార్థులకు అవగాహన

**లేపాక్షి, నవంబర్ 27 ప్రభాతవార్త**


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

స్థానిక జ్యోతిబావూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఇన్‌స్పెక్టర్ శాంతి ల్డ్, హెడ్ కానిస్టేబుల్ పాటిల్, రామకృష్ణలు సహజ విపత్తులు మానవ నిర్మిత విపత్తులపై గురువారం అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ సుందర్రాజు నేతృత్వంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, భూకంపాలు సంభవించినప్పుడు, దట్టమైన పొగలు ఆవిర్భవించినప్పుడు ప్రాణాపాయస్థితి నుంచి బయటపడే మార్గాలను వివరించారు. అదేవిధంగా గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ ఏ విధంగా చేయాలో వివరించారు. ప్రయోగాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమన్నీ విద్యార్థులు అవగాహనతో తిలకించారు.

## వైకాపా అధ్యక్షుడు జగన్‌ను కలిసిన సోషల్ మీడియా ఇన్‌చార్జ్ శ్యాంప్రసాద్‌రెడ్డి

**లేపాక్షి, నవంబర్ 27 ప్రభాతవార్త**


జగన్‌ను కలిసిన శ్యాంప్రసాద్‌రెడ్డి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని సోషల్ మీడియా ఇన్‌చార్జ్ నియోజకవర్గ అధ్యక్షులు శ్యాంప్రసాద్‌రెడ్డి బెంగళూరులో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో వైకాపా స్థితిగతులపై చర్చించారు. పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని శ్యాంప్రసాద్‌రెడ్డికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు.

## ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఆనంద్‌రాజు ప్రమాణస్వీకారం

**కనేకల్లు నవంబర్ 27 ప్రభాతవార్త**


ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ని సన్మానిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర కులం కార్పొరేషన్ డైరెక్టర్‌గా కనేకల్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్‌రాజు బీసీ సంక్షేమ భవనం విజయవాడ గొల్లపూడిలో ఆంధ్రప్రదేశ్ బీసీ శాఖ మంత్రివర్యులు సవితమ్మ ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సగర ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. సందర్భముగా కనేకల్లు కి చెందిన నాయకులు పలువురు పుష్పగుచ్చం సమర్పించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఏపీ ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఆనందరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ ప్రభుత్వ విప్పు రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు చొరవతోనే నా మీద నమ్మకంతో డైరెక్టర్ గా నియమించినందుకు ధన్యవాదములు తెలియజేశారు. ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ గా నా వంతు సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ లాలప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా, మాల్యం ప్రభాకర్, గడ్డం వీరప్ప, లక్ష్మన్న, శ్రీరాములు ,మొహమ్మద్, అబ్దుల్, పాలేగార్ మారుతి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వేతనంతో పదవ తరగతి విద్యార్థుల పరీక్షల ఫీజు...!

**ధర్మవరం, నవంబర్ 27 ప్రభాతవార్త**



ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, వారి కుటుంబాలపై ఆర్థికభారం పడకుండా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యమైన ప్రజాహిత నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గంలోని మొత్తం 1800 మంది 10వ తరగతి విద్యార్థుల శీలీది పబ్లిక్ పరీక్షా ఫీజును పూర్తిగా తన వ్యక్తిగత నెలజీతం నుంచే భరించనున్నట్టు మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రకటించారు. మొత్తం రూ. 2,34,000ను విద్యార్థుల పరీక్షల ఫీజుల కోసం సమర్పిస్తూ, విద్యా ప్రోత్సాహానికి ఆయన ఎంత ప్రాధాన్యం ఇస్తారో మరోసారి ప్రజలకు స్పష్టంచేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, కు అధికారిక లేఖను పంపారు. ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల వివరాలు, పరీక్షా ఫీజులను జమ చేయాల్సిన ప్రభుత్వ బ్యాంకు ఖాతా సమాచారం, అలాగే తుది ధృవీకరించిన పరీక్షా ఫీజు మొత్తాన్ని వెంటనే అందించాలని లేఖలో కోరుతూ, ఆలస్యం లేకుండా విద్యార్థులకు ఈ ఆర్థిక సహాయం చేరేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు.

## ఎస్ ఈ ని సన్మానిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

**డి.హిరేహాళ్ నవంబరు 27 ప్రభాతవార్త**


విద్యుత్ శాఖ ఎస్ ఈ ని సన్మానిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప అనంతపురం జిల్లా విద్యుత్ శాఖ శేషాద్రి శేఖర్, గోరంట్ల సీఐ బోయ శేఖర్ లను సన్మానించారు. గురువారం వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ఆ సేవా సమితి ఉప కార్యదర్శి నారాయణ స్వామి, కోశాధికారి చంద్రశేఖర్ సభ్యులతో కలిసి బళ్లారి పట్టణంలోని అల్లం భవన్‌లో నిశ్చితార్థ కార్యక్రమానికిహాజరైన ఎస్‌ఈ, సిఐలను మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానించారు. బళ్లారి పట్టణంలోని అల్లం భవన్ లో బొమ్మనహాళ్ మండలం వాల్మీకి సంఘం అధ్యక్షులు వన్నప్ప దంపతుల ఆహ్వానం మేరకు గణేష్, ప్రత్యూష ల నిశ్చితార్థ కాలక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన వారిని వాల్మీకి సంఘం అధ్యక్షులు వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరఫున ఆసేవా సమితిసభ్యులు, ఆసామాజికవర్గం పలువురు ఉద్యోగులుతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం విద్యుత్ శాఖ ఏడి శ్రీనివాసనాయుడు, ఏఈలు లక్ష్మిరెడ్డి, సలీం, లైన్ ఇన్స్పెక్టర్ సయ్యద్, విశ్రాంతి ఉద్యోగులు నాయకుల రామన్న, శ్రీరాములు, రామాంజనేయప్రసాద్, రామకృష్ణయ్య, వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, విశ్రాంతి ఆర్మీ ఉద్యోగి వాల్మీకి జోగప్ప, సభ్యులు అజయ్ ట్రైలర్ రఘు, ముత్తయ్య, సిద్దలింగప్ప, తిప్పేస్వామి, మిత్రులు పైగేరి హమాలి యూనియన్ అధ్యక్షులు కురుబ గురమాల్ శ్రీనివాసులు, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, భీమరాజులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 10న సిపిఐ శత వసంతాల వేడుకలు

**పోరాట యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మానం**

**ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులది చారిత్రాత్మక ఉద్యమం**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున**

**కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 27 ప్రభాతవార్త**



సమావేశం నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికై వంద సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులది చారిత్రాత్మక ఉద్యమమని, డిసెంబర్ 10వ తేదీన అనంతపురంలో జరుగు శత వసంతాల వేడుకల సందర్భంగా పోరాట యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సీనియర్ నాయకులు బి. కే గోపాల్ అధ్యక్షతన నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ సహాయ కార్యదర్శి నరసింహులు తో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 10న అనంతపురంలోని లలిత కళాపరిషత్తులో జరుగు సిపిఐ ఆవిర్భావ శత వసంతాల వేడుకలలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్ తదితరులు యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మానసభలో పాల్గొంటారన్నారు.దేశ స్వాతంత్ర ఉద్యమంలో అగ్ర భాగాన నిలిచిందని, ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక న్యాయంకోసం,ఉద్యమిస్తూనే మతోన్మాద విధానాలను ఎండగట్టిందన్నారు. జిల్లాలో లక్షలాదిఎకరాల భూమి పేదలకు పంచిందని భూస్వాములకు ఎదురొడ్డి పేద ప్రజలకు భూమిని పంచిన ఘనత సిపిఐ దన్నారు. సాగునీరు తాగునీరు సాగునీటి ప్రాజెక్టుల పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై, కృష్ణ జలాలుకోసం అనేకఉద్యమాలు నిర్వహించిందన్నారు. హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందన్నారు. నివేశిన స్థలాలు పక్కా ఇళ్ల కోసం అనేక ఉద్యమాలు నిర్మించడమే గాక వేలాది మందికి గుడిసెలు వేయించి ఆశ్రయం కల్పించింది అన్నారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండల కార్యదర్శి నాగరాజు నాయక్ సెట్టూరు మండల కార్యదర్శి తిమ్మరాయుడు కుందుర్పి మండల సహాయ కార్యదర్శులు రామదాసు. ఈరన్న కళ్యాణదుర్గం మండల సహాయ కార్యదర్శులు వెంకటేశులు శ్రీనివాసులు నాయక్ కంబదూరు మండల సహాయ కార్యదర్శి చిక్కన్న రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నాగభూషణం వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు బిసలప్ప మహిళా సమాఖ్య తాలూకా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి, కవిత పట్టణ సహాయ కార్యదర్శులు బుడెన్, సల్లవుద్దీన్ బ్రహ్మసముద్రం మండల సహాయ కార్యదర్శి రాంబాబు. నాయకులు నాగరాజు ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

**బాగా చదువుకోవాలని మందలించారని..**

## విద్యార్థిని ఆత్మహత్య

**హిందూపురం టౌన్ నవంబర్ 27 ప్రభాతవార్త**

చదువుపై నిర్లక్ష్యం వద్దని బాగా చదువుకోవాలని ఇంట్లో వారు మందలించడంతో క్షణికావేశంలో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్యనారాయణపేటలో జరిగింది. స్థానిక న్యూ మున్సిపల్ మార్కెట్ కాంప్లెక్స్ లో ఎర్రగడ్డల వ్యాపారి నరసింహులు నాలుగవ కుమార్తె భాను తేజ(19) ఎన్లైట్ కళాశాలలో బి బి ఏ ప్రథమ సంవత్సరం విద్యార్థిని. ఎంతో కష్టపడి తండ్రి చదివిస్తున్నందున మంచి మార్కులు తెచ్చు కోవాలని మందలించడంతో జీవితంపై విరక్తి చెంది క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంది. మేడపై ఉన్న గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. నూరేళ్ల జీవితాన్ని చిన్న వయసులోనే అర్ధాంతరంగా బలవన్మరణానికి పాల్పడిందని బంధువులు, స్నేహితులు విషాదంలో మునిగిపోయారు. ఏఎస్ఐ జయలలిత కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా మహా కుంభాభిషేకం

**హిందూపురం నవంబర్ 27 ప్రభాతవార్త**

స్థానిక టీచర్స్ కాలనీలో నూతనంగా నిర్మితమైన అచలేశ్వర స్వామి దేవాలయంలో మహా కుంభాభిషేక వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ ప్రతినిధులు శ్రీ గురురాజ గురూజీ, సడిఅప్పన్ తదితరుల ఆధ్వర్యంలో జంగమ పూజారి స్వాములు మహేష్, ప్రసాద్ ఐదు అడుగుల ఎత్తు శివలింగానికి విశేష అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు చేశారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే హోమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ గోపురంపై కలశాన్ని ప్రతిష్ట చేసి మహా కుంభాభిషేకం చేశారు. ఆలయంలో మహిళా భక్తులు పంచాక్షరి మంత్రం, శివ సహస్రనామ స్తోత్రాలు పఠించారు. ఈ వేడుకలో మున్సిపల్ చైర్మన్ రమేష్, టిడిపి నాయకులు భాస్కర్ తత్ర భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తదుపరి భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కొత్తచెరువు విద్యార్థి ఉత్తమ ప్రదర్శన

**కొత్తచెరువు నవంబర్ 27 ప్రభాతవార్త**


విద్యార్థి దేవిక ను అభినందిస్తున్న హెచ్‌ఎం నూర్జహాన్

శ్రీకాకుళం జిల్లాలో రాష్ట్రస్థాయి అండర్ 14 అథ్లెటిక్స్ పోటీలు ప్రభుత్వ నిర్వహించింది ఈ పోటీలలో శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి నీ దేవిక 100 మీటర్ల పరుగు పందెంలో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి నాలుగవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థిని దేవికను పిడి నారాయణమ్మ ను ప్రధానోపాధ్యాయురాలు నూర్జహాన్ అభినందించారు.

## సివిల్ సర్వీసెస్ శిక్షణా తరగతులకు దరఖాస్తులు ఆహ్వానం

**పుట్టపర్తి టౌన్, నవంబర్ 27, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ కొరకు శిక్షణా తరగతులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిక కార్యాలయం పుట్టపర్తిలో జూనియర్ అసిస్టెంట్ రమేష్ ను సంప్రదించి శిక్షణా తరగతులకు దరఖాస్తులు పొందవచ్చునన్నారు. దరఖాస్తులు పొందడానికి గడువు 30.11.2025 వరకు పొడిగించబడిందన్నారు. దరఖాస్తులను పరిశీలించి అర్హత గల అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్ష 5.11.2025 న అనంతపురంలో నిర్వహించబడుతుందని కావున ఆసక్తిగల బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు నిర్ణీత గడువులోపు దరఖాస్తులు పొంది శిక్షణ తరగతులలో పాల్గొనుటకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## పెద్దమంతూరు గ్రామస్తులు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు గ్రామస్తులు**

**విగ్రహ దాత సవితమ్మకు రుణపడి ఉంటాం- పీఎం శంకర్**

**రొద్దం, నవంబర్ 27 ప్రభాతవార్త**


భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు

మండల పరిధిలోని పెద్ద మంతూరు పంచాయతీ రొప్పాల గ్రామం లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు తెదేపా నాయకులు గ్రామస్తులు కలిసి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశాల మేరకు రొప్పాల గ్రామం పరిధిలో ఆర్డిటి కార్యాలయం దగ్గర అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని అడిగిన వెంటనే అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు మంత్రి సవితకు ఎస్సీ కాలనీవాసులు అన్యత కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం తెదేపా నాయకులు గ్రామస్తులు కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడం జరిగింది ఈ కార్యక్రమంలో కన్వీనర్ నరహరి చంద్రమోళి వెంకట్రామిరెడ్డి టైలర్ ఆంజనేయులు యు నరసింహులు అశ్వర్థ నారాయణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిల్లలపై లైంగిక దాడుల నిరోధం, ప్రారంభ బాల్య అభివృద్ధి పై మండల స్థాయి శిక్షణ

**కళ్యాణదుర్గం నవంబర్ 27 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ జారీ చేసిన ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్.ఈ.బి. దేవి ఆధ్వర్యంలో బాలల ఆరోగ్య సేవలు, అసంక్రమిత వ్యాధుల కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్. నారాయణ స్వామి పర్యవేక్షణలో కళ్యాణ దుర్గం ఇందిరమ్మ కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లలపై లైంగిక దాడుల నిరోధం, ప్రారంభ బాల్య అభివృద్ధిపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను జిల్లా త్వరిత చికిత్స కేంద్రానికి చెందిన పిల్లల మనోవైద్య నిపుణులు, జాతీయ మానసిక ఆరోగ్య సంస్థలో ప్రత్యేక శిక్షణ పొందిన ప్రధాన ట్రైనర్ సుందరరావు సిరిగిరి పిపిటీ ద్వారా వీడియోల ద్వారా పిల్లలపై లైంగిక దాడి గురించి అవగాహన కల్పించారు. పోక్సో,జె.జె. చట్టంపై వివరించారు. బాల్య ట్రామా (మానసిక గాయం) ప్రభావం, గ్రూమింగ్ (మోసపూరితంగా పిల్లలను ఆకర్షించడం),ఆన్‌లైన్ గ్రూమింగ్, ఆఫ్‌లైన్ గ్రూమింగ్, పిల్లలు లైంగిక దాడి విషయాన్ని చెప్పే విధానం, ఆ సమయంలో కనిపించే సంకేతాలు, పిల్లలపై లైంగిక దాడి జరిగిన సందర్భం, అనుభవం గుర్తించడం, పిల్లల అంతరంగ స్వరాన్ని వినడం, వారి అనుభూతిని అర్థం చేసుకోవడం అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా బాలల సంక్షేమ (ఐ.సి.డి.ఎస్), విద్యాశాఖ, ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థల బాధ్యతలు వివరించారు. అనంతరం ప్రారంభ బాల్య అభివృద్ధి శిక్షణలో జననం నుండి ఆరు సంవత్సరాల వరకూ అభివృద్ధి దశలు, మెదడు అభివృద్ధి ప్రాముఖ్యత, శారీరక, మానసిక, భాషా, సామాజిక అభివృద్ధిపై వివరించారు. అన్ని శాఖల అధికారులు కలిసి పనిచేస్తేనే పిల్లలపై లైంగిక దాడులను అరికట్టి, ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించగలమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, సిడిపిఓ పద్మావతి, ఎంపీడీవో బాబు,డిఈఐసికి మేనేజర్ రజిత, ఫిజియోథెరపిస్ట్ దరిష, ఎర్లీ ఇంటర్వెంషనిస్ట్ చంద్రకళ, సోషల్ వర్కర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

## 10.30కోట్ల పనులపై సామాజిక తనిఖీ

**అగళి, నవంబర్ 27 ప్రభాతవార్త**

గతంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులపై 19వ విడత సామాజిక తనిఖీ నిర్వహిస్తామని ఎంపిడిఓ గంగాధర్, ఏఓ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. అందులో భాగంగా మండల ప్రజా పరిషత్ ఆఫీస్‌లో పని గుర్తింపు సంఖ్య వారిగా వర్క్‌వైజ్‌ఫైజ్ సామాజిక తనిఖీ బృందం బిఆర్‌సిలు, సాంకేతిక సిబ్బంది నుంచి ఫైల్స్ తీసుకున్నట్లు తెలిపారు. మ ండలంలో దాదాపు 855 పనులకుగాను 10,30,33,857 రూపాయలను ఖర్చు చేసినట్లు సదరు ఖర్చుపై సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మొదటి విడతగా ఇనగలూరు, హల్లికెర, రామణపల్లి పంచాయితీలలో రేపటి నుంచి సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## వాడి వేడిగా కౌన్సిల్ సమావేశం

**గుత్తి, నవంబర్ 27 ప్రభాతవార్త**


మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతున్న దృశ్యం

తమ వార్డుల్లో చేపడుతున్న పనుల గురించి కనీసం అధికారులు తమకు సమాచారం ఇవ్వడం లేదని కౌన్సిలర్లు మండిపడ్డారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం చైర్‌పర్సన్ వన్నూరుబీ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాడి వేడిగా జరిగిన సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ వరలక్ష్మి, కౌన్సిలర్లు వరదరాజులు, రమణ, తదితరులు మాట్లాడుతూ తమ తమ వార్డుల్లో సమస్యలు పరిష్కారం కాక ప్రజలకు సమాధానం చెప్పుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. ఎన్టీఆర్ సర్కిల్లో నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కౌన్సిలర్లు కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, మేనేజర్ రాంబాబు, సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన టీడీపీ నేత పాలబండ్ల శ్రీరాములు

**బ్రహ్మసముద్రం నవంబర్ 27 ప్రభాతవార్త**


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

మండల కేంద్రానికి చెందిన గంధవీడి నాగ రాజు ఆహ్వానం మేరకు తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు వివాహ వేడుకల కు హాజరై గంధ వీడి పంపాపతి కుమారుడు సునీల్ మరియు అంకితల విన్వాహ ను తిలకించి నూతనవధూవరులను ఆశీర్వదించ డం జరిగింది. ఈ వేడుకలో కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు జడ్పీటీసీ ప్రభావతి, మాజీ ఉప సర్పంచ్ తలారి పరమేష్, బసప్ప, వడ్డే శివప్ప, తదితర తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోర్టు ఉత్తర్వుల మేరకు అర్హులైన వారికి పెనుకొండలో ఇంటి స్థలాలు ఇవ్వాలి

**కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించిన సిపిఎం నాయకులు**


కోర్టు ఉత్తర్వుల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

**పెనుకొండ నవంబర్ 27 (ప్రభాతవార్త)**

అర్హులైన వారందరికీ కోర్టు ఉత్తర్వులు మేరకు పెనుకొండలో ఇంటి స్థలాలు ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు కోరారు. కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని కరపత్రాన్ని గురువారం పెనుకొండ పట్టణంలోని గాంధీ సర్కిల్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు హరి మాట్లాడుతూ పెనుకొండ పట్టణంలో సొంత ఇంటి కోసం ఇల్లు లేని వారు గత మూడు సంవత్సరాలుగా అనేక రూపాలలో ఉద్యమాలు చేశారు, సర్వేనెంబర్ 6883 లో వేసుకున్న గుడిసెలను దౌర్జన్యంగా తొలగించారు, అరెస్టులు చేసి నాయకులపై కేసులు బనాయించారు మహిళలు ముసలి వాళ్లు మైనార్టీలు అనే కనికరం లేకుండా దుర్మార్గంగా అక్కడి నుంచి ఈడ్చిపారేశారు. అయినను ఈ పాలకులకు కనువిప్పు కలగలేదు ఎంత మొరపెట్టుకున్నా వారి రోదన అరణ్యరోధన అయింది. అర్జీ పెట్టుకున్న 90 రోజులలో ఇంటి స్థలం ఇస్తామన్న వారు లేరు, గెలిచిన తర్వాత ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఏమీ మాట్లాడడం లేదు. అధికారులు మారారు, పాలకులు మారారు, కానీ ఇల్లు లేని వారి సొంత ఇంటి కల నెరవేరలేదు,వారి తలరాత మారలేదు ప్రభుత్వం ఇల్లు ఇవ్వదు. గుడిసెలు వేసుకుంటే ఒర్వరు, కోర్టు ఉత్వరులు అమలు చేయరు. పేదవాడు రెండు సెంట్లు జాగా అడిగితే ఆటంకాలు ,అరెస్టులు, ఎన్నాళ్ళు ఇలా? మరి ఇంకెన్నాళ్లు కూటమి హామీలతో కాలం గడపాలి. ప్రజలందరూ ఐక్యమై సొంత ఇంటి కల నెరవేరే వరకు పోరాడితే తప్ప ఇంటి సమస్య పరిష్కారం కాదు అని పేదవాడి సొంత ఇంటి కోసం ఈ నెల 29 తేదీన పెనుగొండ ఆర్డిఓ కార్యాలయం దగ్గర సిపిఎం పార్టీ చేపట్టిన ధర్నాలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బాబావలి, వెంకట్ రాముడు, తిప్పన్నా, అంజనప్ప, తిప్పన్నా, జబ్బార్, వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు బావమ్మ, మాబున్నీసా, సావిత్రమ్మ ,లక్ష్మీదేవి, శ్రీనివాసచారి పాల్గొనడం జరిగింది.

## కన్నుల పండువగా ఈశ్వరమ్మ అమ్మవారి గ్రామోత్సవం

**-బంగారువర్ణ అశ్వరథంలో ఉత్సవమూర్తిను కొలువుదీర్చి ఊరేగింపు**

**-అమ్మవారికి విశేష పూజలు, నృత్యాలు చేసిన మాలదారులు**

**ఉరవకొండ, నవంబరు 27 ప్రభాతవార్త**


అశ్వరథంలో కొలువుదీర్చిన ఈశ్వరమ్మ అమ్మవారి ఉత్సవమూర్తి

ఈశ్వరమ్మ అమ్మవారి గ్రామోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మార్గశిర సప్తమి గురువారం రాత్రి ఉరవకొండ పట్టణంలో వైభవంగా జరిగింది. స్థానిక ఈశ్వరమ్మ ఆలయంవద్ద నుండి ప్రత్యేకంగా ముస్తాబుచేసిన చేసిన బంగారువర్ణ అశ్వరథంలో ఈశ్వరమ్మ అమ్మవారి ఉత్సవమూర్తితోపాటు చిట్వేలు రంగయ్యస్వామి విగ్రహాన్ని కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహిళలు, యువతులు హారతి పల్లెలతో ముందు నడుస్తుండగా మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ గ్రామోత్సవం వైభవంగా జరిగింది. అమ్మవారి మాలదారులు దారి పొడవునా బాణాసంచా పేల్చుతూ అమ్మవారిని కీర్తిస్తూ భజనలు చేస్తూ, నృత్యాలు చేశారు. గ్రామోత్సవంలో అమ్మవారి భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కాగా ఉదయం ఈశ్వరమ్మ, రంగయ్యస్వామి ఆలయాల్లో విశేష అభిషేకాలు, పూజలు కొనసాగగా భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.


గ్రామోత్సవంలో హారతులతో ముందు నడుతుస్తున్న మహిళలు

## ఎరువుల దుకాణాలు, గోదాములను తనిఖీ చేసిన అధికారులు

తాడిపత్రిటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త



ఎరువులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

తాడిపత్రి మండల పరిధిలోని ఎరువుల దుకాణాలు, గోదాములను గురువారం రాయదుర్గం సహాయ వ్యవసాయ సంచాలకులు పద్మజా, తాడిపత్రి మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా మన గ్రోమోరు, శ్రీసాయి కేశవ ఫెర్టిలైజర్స్, న్యూ అన్నదాత ఫర్టిలైజర్స్, శ్రీగురుదత్త ఎంటర్‌ప్రైజెస్‌లో ఎరువుల స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ పత్రాలు, కొనుగోలు-అమ్మకాల వివరాలు, గడువు తేదీలు, లేబులింగ్, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. శ్రీసాయి కేశవఫర్టిలైజర్ షాప్‌లో 14 35 14 ఇరిగేషన్ ఉన్నందున స్టాప్ సేల్స్ ఇవ్వడం జరిగిందని, అలాగే న్యూ అన్నదాత ఫర్టిలైజర్ షాప్‌లో ఎంఒపి 20 బ్యాగులు వ్యత్యాసం ఉన్నందున స్టాప్ సేల్స్ ఇవ్వడం జరిగిందన్నారు. తనిఖీల్లో దుకాణాల్లో లేబులింగ్ లోపాలు, అనుమతి లేకుండా స్టాక్, ధరలో వ్యత్యాసాలు, గడువు ముగిసిన ఎరువుల నిల్వ తేడాలు ఉంటే సంబంధిత వారికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు నాసిరకం, అనుమానాస్పద ఎరువుల విక్రయం గమనించినట్లయితే వెంటనే తాడిపత్రి మండల వ్యవసాయ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని వారు తెలియచేశారు.

## చెరువులు నింపి రైతులను ఆదుకోవాలి

-హెచ్ఎల్‌సి అధికారులతో చర్చించిన వైసిపి మండల కన్వీనర్



హెచ్ఎల్‌సి అధికారులతో మాట్లాడుతున్న వైసిపి మండల కన్వీనర్

పుట్లూరు, నవంబర్ 27 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలోని చెరువులకు సుబ్బరాయసాగర్ నుండి హెచ్ఎల్‌సి నీటిని విడుదల చేసి చెరువులను నింపి రైతులను ఆదుకోవాలని వైసిపి మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వరరెడ్డి హెచ్ఎల్‌సి అధికారులను కోరారు. మండలంలోని సంజీవపురం గ్రామ సమీపంలో వున్న సుబ్బరాయసాగర్‌ను వైసిపి నాయకులు, రైతులతో కలిసి ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడే వున్న హెచ్ఎల్‌సి అధికారులతో నీటి సరఫరా గురించి ఆరా తీశారు. పుట్లూరు మండలం ఎక్కువ శాతం వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. భూగర్భ జలాలు అడగంటి పోవడంతో గ్రామాల్లో తాగునీటి కష్టాలు నెలకొంటున్నాయని తమ చెరువులకు నీటిని విడుదల ఎప్పుడు చేస్తారో రైతులకు సమాధానం చెప్పాలన్నారు. అనంతరం హెచ్ఎల్‌సి ఈఈ పార్థసారధి మాట్లాడుతూ సుబ్బరాయసాగర్ నుండి గత సంవత్సరం కంటే ఈ ఏడాది ముందుగానే నీటిని విడుదల చేశామని కానీ సాగర్ గేట్లు పైకి లేవకుండా మొరాయించడంతో కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ నుండి టీమ్ రప్పించి ప్రయత్నం చేశామన్నారు. కానీ గేట్లు పైకి లేవక పోవడంతో నీరంతా వృధా అవుతున్న నేపథ్యంలో బొప్పేపల్లి చెరువుకు నీటిని సరఫరా చేస్తున్నామని, మండలంలోని నీటికొరత గురించి జిల్లా ఉన్నతాధికారులకు వివరించడం జరిగిందన్నారు. గార్లదిన్నె మండలం పెనకచెర్ల డ్యామ్ నుండి వచ్చే కాలువలో విపరీతమైన జమ్ము పెరగడంతో నీటి ఉధృతి తక్కువగా ఉండడంతో యంత్రాల సహాయంతో వాటిని తొలగిస్తున్నామన్నారు.

**తప్పకుండా చెరువులకు నీటిని విడుదల చేస్తాం :**

కొన్ని అనివార్యకారణాల వలన నీటి విడుదల ఆలస్యం అయిందని పెనకచెర్ల డ్యామ్‌లో నీరు చాలా ఉందని, సుబ్బరాయసాగర్ నీటిమట్టం తగ్గగానే గేట్లు మరమ్మత్తులు చేయించి, డిసెంబర్ ఆఖరి వారంలో పుట్లూరు చెరువులకు నీటిని విడుదల చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని హెచ్ఎల్‌సి అధికారులు పార్థసారధి, డిఈ సూర్యనారాయణ, జెఈ శ్రీనివాసులు రైతులకు తెలియచేశారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్యశిబిరం



కంటి అద్దాలు పంపిణీ చేసిన దృశ్యం

యాడికి, నవంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువులో గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్‌క్లబ్ కార్యాలయంలో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి దాదాపు 40 మంది హాజరయ్యారు. వారికి ఆసుపత్రి సిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహించారు. వారిలో 16 మందిని శస్త్రచికిత్సల కోసం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లక్ష్మినారాయణశెట్టి మాట్లాడుతూ తమ క్లబ్ తరుపున ప్రతి నెలా ఈ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ వైద్యశిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా గత నెల ఆపరేషన్లు చేయించుకున్న వారికి చెకప్ చేసి కంటి అద్దాలు ఇవ్వడం కూడా జరిగిందన్నారు. వైద్యశిబిరానికి హాజరైన వారికి అల్లాబకాష్ భోజనవసతి కల్పించారు. ఆపరేషన్లకు ఎంపికైన వారిని ఉచితంగా బస్సులో తీసుకెళ్లి తిరిగి మరలా వారి గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ అల్లాబకాష్, మురళీకృష్ణ, జయరామిరెడ్డి, సత్యనారాయణ, సూర్యనారాయణ, శేషానందరెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ

పుట్లూరు, నవంబర్ 27 ప్రభాతవార్త



ఎరువులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

పుట్లూరు మండల పరిధిలోని ఎరువుల దుకాణాలు, గోదాములను గురువారం రాయదుర్గం సహాయ వ్యవసాయ సంచాలకులు పద్మజా, పుట్లూరు వ్యవసాయాధికారి కాత్యాయని ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా మన గ్రోమోరు, లక్ష్మీ శ్రీనివాస ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, భవాని ఫర్టిలైజర్స్‌లో ఎరువుల స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ పత్రాలు, కొనుగోలు-అమ్మకాల వివరాలు, గడువు తేదీలు, లేబులింగ్, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. దుకాణాల్లో లేబులింగ్ లోపాలు, అనుమతి లేకుండా స్టాక్, ధరలో వ్యత్యాసాలు, గడువు ముగిసిన ఎరువుల నిల్వ తేడాలు ఉంటే సంబంధిత వారికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు నాణ్యమైన, ప్రమాణాలకు అనుగుణమైన ఎరువులు అందించడమే ముఖ్య లక్ష్యమన్నారు. భవిష్యత్తులో కూడా తనిఖీలు కొనసాగుతాయన్నారు. రైతులు నాసిరకం, అనుమానాస్పద ఎరువుల విక్రయం గమనించినట్లయితే వెంటనే పుట్లూరు మండల వ్యవసాయ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని వారు తెలియచేశారు.

## ఘనంగా సపోస్ క్రిస్మస్ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న దృశ్యం



విందు ఏర్పాటు చేసిన దృశ్యం

తాడిపత్రిటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సుంకులమ్మపాలెంలోని సిఎస్ఐ చర్చిలో గురువారం సపోస్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫాస్టర్ జోషఫ్ ఆధ్వర్యంలో ప్రతేక ప్రార్ధనలు నిర్వహించరు. ఈ వేడుకలకు పట్టణంలోని క్రైస్తవలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ప్రార్ధనల అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బింగి ప్రభాకర్, బింగి రాజశేఖర్, బింగి రవి, బింగి ప్రవీణ్, సంఘ పెద్దలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వార్డులో సమస్యలు తెలుసుకున్న కౌన్సిలర్లు



వార్డులో పర్యటిస్తున్న టిడిపి కౌన్సిలర్లు

తాడిపత్రిటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని 27వవార్డు ఆసుపత్రిపాలెంలో వార్డు కౌన్సిలర్ రేష్మాపర్వీన్‌తో పాటు వైస్‌చైర్మన్లు, టిడిపి కౌన్సిలర్లు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని వారు తెలియచేశారు.

## పిల్లల్లో మానసిక నిరాశకు సోషల్ మీడియా కారణం

- బాలల కమిషన్ చైర్మన్ శశిధర్ కోసాంబే అంటున్నారు.



కార్యక్రమం ప్రారంభిస్తున్న దృశ్యం

బళ్లారి నవంబర్ 27 ప్రభాతవార్త

బెంగళూరు, చిక్కమగళూరు, బెల్గాం, రాయచూర్ మరియు చామరాజనగర్ సహా రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో కేంద్ర మరియు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నిర్వహించిన సర్వేలో 99 శాతం మంది పిల్లలు సోషల్ మీడియాకు బానిసలని, మానసికంగా బలంగా లేరని మరియు నిరాశకు గురవుతున్నారని వెల్లడైందని కర్ణాటక రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ శశిధర్ కోసాంబే అన్నారు. గురువారం నగరంలోని బిడిఏఏ ఆడిటోరియంలో రీడ్స్ ఇన్‌స్టిట్యూట్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, దితిదిలిరీ సంయుక్తంగా నిర్వహించిన ఖిబాల్య వివాహాలను నివారించడంలో సవాళ్లు మరియు పరిష్కారాలుఖి అనే అంశంపై ఒక రోజు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం తల్లిదండ్రులు తమ పిల్లలలో మంచి ఆలోచనలను నాటాల్సిన అవసరం ఉందని అన్నారు. వారు వారి కదలికలను పర్యవేక్షించాలి. వారిని మంచి పౌరులుగా మార్చాలి. సమాజంలో ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగానికి మధ్య సంస్థలు, సంస్థలు వారధిగా పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. 2030 నాటికి భారతదేశాన్ని బాల్య వివాహ రహితంగా మార్చడానికి అన్ని విభాగాలు, సంస్థలు మరియు ప్రజలు చేతులు కలపాలని కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రి అన్నపూర్ణా దేవి పిలుపునిచ్చారు.బాల్య వివాహాలను నిషేధించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక ఎస్ఓపీలను అమలు చేసింది.అధికారులు తమ బాధ్యతను గ్రహించి వ్యవహరించాలి. దీనికి అందరి సహకారం అవసరమని ఆయన అన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి రాజేష్ ఎన్. హోసమనే మాట్లాడుతూ, రాష్ట్రంలో 60,000 కంటే ఎక్కువ మంది బాల్య వివాహ నిషేధ అధికారులు ఉన్నారని, ప్రభుత్వం, విభాగాలు, స్వచ్ఛంద సంస్థలతో ప్రజలు కూడా చేతులు కలపాలని ఆయన అన్నారు.జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ శోభారాణి వి.జె. మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం అనేక రకాల సౌకర్యాలను కల్పిస్తోందని అన్నారు. పిల్లలు వీటిని ఉపయోగించుకోవాలి. జ్ఞానం మాత్రమే అన్నీ పొందగలదు. కాబట్టి, పిల్లలు చదివే వయస్సులోనే చదువుకోవాలి. ప్రేమ, సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లు మరియు ఇతర కార్యకలాపాల పట్ల వారు ఆకర్షితులవ్వకూడదు. పిల్లలు తప్పులు చేయడం సహజం, వాటిని సరిదిద్దుకుని ఆదర్శవంతమైన జీవితాన్ని నిర్మించుకోవాలి. చిన్న వయసులోనే జీవిత ఆనందాన్ని కోల్పోతే, మీ జీవితమంతా చీకటిలోనే గడుపుతారు. అందువల్ల, వారు విద్యను పొందాలి. ఎవరూ చదువు మానేయకూడదు. వారు చట్టం గురించి తెలుసుకోవాలని ఆయన అన్నారు. రీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి. తిప్పేశప్ప పరిచయ ప్రసంగం చేస్తూ, పిల్లలే దేశ భవిష్యత్తు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలలకు అనుకూలమైన బుక్‌లెట్ మరియు బాల్య వివాహ నిషేధంపై పోస్టర్‌ను లా బుక్ ఫర్ చైల్డ్ ప్రొటెక్షన్ (2వ ఎడిషన్) విడుదల చేశారు. కర్ణాటక రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ మాజీ అధ్యక్షుడు హెచ్.సి. రాఘవేంద్ర రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని బాల్య వివాహాలను నివారించడంలో సవాళ్లు మరియు పరిష్కారాలు అనే అంశంపై విస్తృతమైన సమాచారాన్ని అందించారు. ఈ సందర్భంగా, బళ్లారి నగర డివైఎస్పీ మరియు ఎస్జెపియు సీనియర్ బాలల సంక్షేమ పోలీసు అధికారి చంద్రకాంత్ నందా రెడ్డి, జిల్లా బాలల రక్షణ యూనిట్ బాలల రక్షణ అధికారి సుభద్రా దేవి, రీడ్స్ కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు హనుమంత రెడ్డి, స్వచ్ఛంద సంస్థ అధిపతి సురేష్, హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ 1098, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి యువకులు మరియు మహిళలు, ప్రజలు పాల్గొన్నారు. రీడ్స్ సమన్వయకర్త కె.ఎం. తిప్పేస్వామి స్వాగతం పలికి వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ప్రాజెక్ట్ మేనేజర్ కె. సీతామహ లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రేడ్ 6 పంచాయతీ కార్యదర్శిలకు గ్రేడ్5 గా పదోన్నతి

అనంతపురం రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త

ఉమ్మడి అనంత జిల్లాలోని 120 మంది గ్రేడ్ 6 పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో పంచాయతీ కార్యదర్శి గ్రేడ్6 నుంచి పంచాయతీ కార్యదర్శి గ్రేడ్5 గా పదోన్నతి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ కల్పించడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు తెలిపారు.రేపు ఈ నెల 28న శుక్రవారం వీరికి జిల్లా పంచాయతీ ఆఫీసు లో కౌన్సెలింగ్,నిర్వహించబడుతుందని త్వరలోనే వీరికి పంచాయతీలు కేటాయింపు జరుగుతుందన్నారు.

## వ్యవసాయ రంగం బలోపేతం చేసేందుకే రైతన్నా మీకోసం

- డబురువారిపల్లిలో రైతన్న మీ కోసంలో
- మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, నవంబర్ 27, ప్రభాతవార్త

వ్యవసాయ రంగంలో బలోపేతం చేసేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతన్నా మీ కోసం కార్యక్రమం చేపట్టారని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి రైతులకు తెలియచేశారు. మండలంలోని డబురువారిపల్లిలో గురువారం మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ మం త్రి పల్లె రైతులు, కూటమి నాయకులతో కలసి రైతన్నా మీ కోసం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.... రైతును రాజు చేసేందుకు రైతన్నా మీ కోసం కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, వ్యవసాయంలో సాంకేతికత, ఫుడ్‌ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు, పాడి రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది సలహాలు ఇచ్చి అండగా ఉంటుందన్నారు. వ్యవసాయంలో మేలైన యాజమాన్య పద్దతులు పాటిస్తూ యాంత్రీకరణ ఉపయోగించి సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు వెళ్లి రైతు రెట్టింపు ఆదాయం పొందుతారన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ సమ్మాన్ నిధులు ప్రతి రైతుకు రెండవ విడతలో రూ 7 వేలు జమచేశామన్నారు. రైతును రాజును చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రైతులకు మాజీ మంత్రి పల్లె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ జయచంద్ర, నాయకులు శివారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పొగాకు షఫీ, టిడిపి నాయకులు డాక్టర్ జాకీర్ అహ్మద్, చన్నకేశవులు, అనంద్‌రెడ్డి, గంగిరెడ్డి, విజయ్, డి వెంకటేశులు, జయచంద్రారెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, ఈశ్వరయ్య, నందకిశోర్ నాయుడు, సురేష్, ఆర్ఎస్‌కే సిబ్బంది అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన వారిని పరామర్శించిన మాజీ మంత్రి పల్లె



బాధితులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, నవంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని బత్తినిపల్లిలో ఒ శుభకార్యక్రమంలో గడువుతీరిన సేమియాతో చేసిన పాయసం తిన అస్వస్థతకు గురైన వారిని గురువారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పరామర్శించారు. తీవ్ర అస్వస్థతకు గురైన చలపతి, ప్రకాష్, రాములమ్మ, భాగ్యమ్మ చిన్నారులు జానకిరామ్, హరిరామ్‌ల ఇల్ల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీడి పాఠశాలలో వైద్య చికిత్సలు చేయించుకుంటున్న బాధితుల ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లు భానుప్రకాష్, కమల్‌రోహిత్‌లను అడిగి తెలుసుకున్నారు. అస్వస్థకు గురై అందరూ కోలుకునే వరకూ గ్రామంలో వైద్యం శిబిరం కొనసాగించాలని డాక్టర్ భాను ప్రకాష్‌కు సూచించారు. ఎల్లవేళలా వేడిగా వండిన పదర్థాలనే తినాలని అస్వస్థకు గురైన వారికి మాజీ మంత్రి పల్లె సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కాసే మోహన్‌ను పరామర్శించి రూ 5 వేలు ఆర్థిక సాయం చేశారు. పల్లె వెంట కూటమి నాయకులు ఉన్నారు.

## వృద్ధాశ్రమానికి నిత్యావసరసరుకులు పంపిణీ



విద్యార్థులను ఆశీర్వదిస్తున్న వృద్ధులు

అమడగూరు, నవంబర్ 27 ప్రభాతవార్త

అమడగూరు మండలం గాజులపల్లి కూడలిలో వున్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమానికి శ్రీవిజ్ఞాన్ విద్యాసంస్థల వారు గురువారం నిత్యావసరసరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు ఎదుటివారిని, పెద్దలను ఎలా గౌరవించాలి, అవసరమైతే ఆపదలో ఉన్న వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందించాలి అనే అంశంపై పిల్లలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో శ్రీవిజ్ఞాన్ విద్యాసంస్థల (ఒడిసి) అధినేత మస్తాన్‌వలి, ఆయన సతీమణి సమీఉన్నీసా శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్లు, దుప్పట్లు, బియ్యం బస్తా, తదితర నిత్యావసరవస్తువులను ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతికి అందచేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వృద్ధులు విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీవిజ్ఞాన్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ లవీణా, ఇన్‌చార్జ్ చంద్రమోహన్, విపి అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాయినాథునికి అభిషేకాలు

యల్లనూరు, నవంబర్ 27 ప్రభాతవార్త



షిరిడిసాయిబాబాకు పూజలు నిర్వహించిన దృశ్యం

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు అర్చకులు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్న హారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## బత్తినిపల్లిని సందర్శించిన జిల్లా వైద్యాధికారిణి



అస్వస్థకు గురైన వారిని పరామర్శిస్తున్న జిల్లా వైద్యాధికారిని

ఓబుళదేవరచెరువు, నవంబర్ 27, ప్రభాతవార్త

మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని అది ఆరోగ్య, ఆహార అలవాట్లపై ఆధారపడి జీవన ప్రమాణాల దశ దిశలకు సూచికగా పనిచేస్తుందని అందుకే ప్రజలు ఎప్పుడూ మంచి ఆహార అలవాట్లను తప్పక పాటించాలని జిల్లా వైద్యాధికారిని డాక్టర్ ఫైరోజ్ బేగం పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలో బత్తిని పల్లి గ్రామంలో కలుషిత ఆహారం తిని నీళ్ల విరోచనాలతో అస్వస్థులైన వారిని సందర్శించి పరామర్శించారు. స్థానిక ఆర్డిటి ప్రాంగణములో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్తులతో ఏర్పాటు చేసిన ఆరోగ్య అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... అంటువ్యాధి గా వ్యాప్తి చెందే ఈ నీళ్ల వీరేచనాలపట్ల అతిజాగ్రత్తగా ఉండాలని ఏక కాలంలో వేరువేరు చోట్ల వేగం గా వ్యాప్తి చెందే గుణం కల ఈ వ్యాధి ముఖ్యంగా ప్రమాదకర విభాగం వారైన గర్భవతులు, పిల్లలు, వృద్దులకు ప్రాణాంతకమైనదని కనుక అతి జాగ్రత్త అవసరమని సూచించారు. తదుపరి అశ్వస్తులైనవారిని ఇంటింటా సందర్శించి పరామర్శించి అందుతున్న ఆరోగ్య సహాయచర్యలను సమీక్షించి తగు సలహా సూచనలు అందచేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డి ఏం హెచ్ ఓ డాక్టర్ సునీల్, డాక్టర్ నాగేంద్రనాయక్, వైద్యాధికారి డాక్టర్ బానుప్రకాష్ సిబ్బంది ప్రమీల, రామకృష్ణమ్మ, దిల్ షాద్, శ్రావణి, హసిన్ తాజ్, అనసూయ, గోపాల్ నాయక్, ప్రభాకర్, బాలాజీ నాయక్,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలుడి హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన



కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న దృశ్యం

తలుపుల,నవంబర్27, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని బస్టాండ్ మూడు రోడ్ల కూడలి వద్ద దారుణ హత్యకు గురైన బాలుడికి నిరసనగా సిపిఐ వామపక్షాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలుడు హర్షవర్ధన్ హత్య చేసిన హంతకున్ని వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు. అత్యంత కిరాతకంగా నాలుగేళ్ల బాలుడిని చంపడం దారుణం అన్నారు. ఇటువంటి కిరాతకులను వెంటనే ఉరితీయాలని తెలిపారు. అనంతరం రెండు నిమిషాలు మౌనవ్రతం పాటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు హసన్, సిపిఐ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎద్దుల రాముడు, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చెరువుకు నీరు చేరిన ప్రాంతాన్ని పరిశీలించిన ఎంపీడీవో, కార్యదర్శి



చెరువు నీరు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

అనంతపురం రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన వర్షాలకు అనంత రూరల్ మండలంలోని ఆలమూరు చెరువు నిండి మరువపారి ఆ నీరు దిగువ ప్రాంతానికి చేరి రుద్రంపేట పంచాయతీలోని విశ్వ శాంతినగర్ లో ఇళ్లల్లోకి చేరి ఆ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే, అయితే గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయతుల్లా తో కలసి ఆలమూరు చెరువు వాటర్ పారిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వర్షపు నీరు దిగివ ప్రాంతాలలోని ప్రజలు ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రభుత్వము, ఎమ్మెల్యేలు శాశ్విత పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపీడీఓ రుద్రంపేటలోని సచివాలయం3 కి వెళ్లి పరిశీలించారు.

## విధులలో నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శి పై సస్పెన్షన్ వేటు..

అనంతపురం రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో హౌస్ టాక్స్ వివరాలు అప్డేట్ చేయాల్సిన వాటి వివరములలో 4168 కుటుంబాలకు గాను 3714మంది కుటుంబాలకు కంటే ఎక్కువ మంది ఇంటి యాజమానులకు ఒకటే ఫోన్ నెంబర్ ను అప్డేట్ చేసి ఉన్నారు. ఈ విషయం లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువ పెండింగ్ ఉన్న జిల్లా నుంచి సెక్రటరీ ను నిర్లక్ష్యం వహించిన కారణంగా విధులనుంచి సస్పెన్షన్ చేయమని కమిషనర్ పంచాయతీ రాజ్ వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో అత్యధికంగా ఇంటి యజమానులకు ఒకటే ఫోన్ నంబర్ ను అప్డేట్ చేసిన కారణంగా అశ్వర్థ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ గ్రేడ్ 3 కంబదూరు పంచాయతీ కంబదూరు మండలం పై సస్పెన్షన్ వేటు వేయడం జరిగిందని కావున జిల్లాలోనీ అందరూ పంచాయతీ కార్యదర్శి లకు తెలియచేయడం ఏమనగా విధుల యందు నిర్లక్ష్యం వహించరాదు అని, ప్రభుత్వము ప్రాధాన్యంగా తీసుకున్న స్వర్ణ పంచాయతీ వివరాలు తో పాటు వివిధ గ్రామ పంచాయతీ పనులకి సంబంచిన వాటిలో ఖచ్చితమైన వివరాలు సేకరించి అప్డేట్ చెయ్యాలని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజ నాయుడు ఆదేశించారు.

## రహదారి చూపించండి

గాండ్లపెంట నవంబర్ 27 ప్రభాతవార్త

మండల సమీపంలోని కటారిపల్లి పంచాయతీకి సంబంధించిన మద్దన్నగారిపల్లి గ్రామస్తులు కటారుపల్లి కి వెళ్లే రహదారిని చూపించాలని తమకు రాకపోకలకు ఇబ్బంది అవుతున్నదని బ్రిటీష్ అయామ్ నుంచి ఉన్న మినహాయింపు రహదారిని చూపించాలని మదన్న గారి పల్లి గ్రామస్తులు మండల తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు

**CHANGE OF NAME**

I, MOHAMMED TASNEEM BANU (Old Name) D/O MOHAMMED MAHABOOB VALI, D.No. 4-330-B, 3 RD ROAD, NEW TOWN, Anantapur-515004 Anantapur (Dist) Andhra Pradesh. Changing My Name From 'MOHAMMED TASNEEM BANU' (Old Name) To **SHAIK TASNEEM BANU** (New Name). Henceforth, I Am Being Called As **SHAIK TASNEEM BANU** For All Purposes.

04ATP27_04ATP27.qxd 27-11-2025 PM 10:43 Page 1



## మాంటిస్సోరిలో సిఎ కెరీర్ కౌన్సిలింగ్ సదస్సు



కెరీర్ కౌన్సిలింగ్ సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

స్థానిక సంగమేష్‌నగర్, గుత్తి రోడ్‌లో మాంటిస్సోరి పాఠ శాల లోని 8, 9, 10వ తరగతి వి ద్యార్థులకు సిఎ కెరీర్‌పై అవ గాహన సదస్సు నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విషయ నిపుణులు ఐసిఎఐ అనం తపురం జిల్లా కార్యదర్శి ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ డి.అరవిం దరామ విద్యార్థులకు సిఎ కోర్సు ప్రముఖ్యత, నిర్మాణ స్థాయి నుంచి ఫైనల్ వరకు ఉన్న వివిధ దశలు, చదువులో అనుసరి ంచవలసిన పద్ధతులు, ఎదుర్కొనే సవాళ్లు, భవిష్యత్తు అవకాశాలను గురించి విశదీకరించారు. విద్యార్థులు చిన్న వయస్సులోనే కెరీర్ ఎంపికలపై సరైన అవగాహన పొందడం ఎంతో అవసరం అని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సిఎ మధుకృష్ణ స్పష్టమైన సమాధానాలతో వారికి సిఎ కోర్సు పై నమ్మకం కల్పించారు. అనంతరం పాఠశాలల కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా సిఎ చే వివిధ విద్యా సంస్థల్లో ఏర్పాటు చేయ బడ్డ ఈ సదస్సును గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాది ంచబోతున్నదని, అందులో తమ పాఠశాల ప్రధాన పాత్ర పోషించడం గర్వ కారణమనీ, ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాలల కార్యదర్శి కె. మాధవి, ప్రిన్సిపాల్ కె.పద్మావతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అరుణాచలంలో గిరి ప్రదక్షణ చేసిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్







అరుణాచలేశ్వరుని సన్నిధిలలో పరిటాల సునీత, శ్రీరామ్ కుటుంబ సభ్యుల దృశ్యాలు

రాప్తాడు, నవంబర్ 27 ప్రభాతవార్త

తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అరుణాచలం క్షేత్రాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ దర్శించుకున్నారు. గురువారం తెల్లవారుజామున అరుణాచలం చేరుకున్న సునీత, శ్రీరామ్ తమ కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి గిరి ప్రదక్షణ చేశారు. కాలినడకన గిరి ప్రదక్షణ చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయంలో అరుణాచలేశ్వరున్ని, పార్వతీదేవి (అపీత కుచాంబిక) అమ్మవారిని దర్శించుకున్నారు. అరుణాచలేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్‌కు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం మొత్తాన్ని సందర్శించారు. అక్కడి ప్రాముఖ్యతను అర్చకులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ.. ఆరుణాచలంలో గిరి ప్రదక్షణ చేయాలని చాలా రోజుల నుంచి అనుకుంటు న్నామని, ఇన్ని రోజులకు అరుణ చలేశ్వరుడు ఆ అవకాశాన్ని కల్పిం చారన్నారు. గిరి ప్రదక్షణ చేసిన తర్వాత మనసు ఎంతో ప్రశాంతంగా ఉందన్నారు. ఆ స్వామివారు, అమ్మ వారి ఆశీస్సులు మన రాష్ట్రంపై ఎప్పటికీ ఉండాలని ఆకాంక్షించారు.

## నేటి నుంచి డిసెంబర్ 4వరకు బస్సుల తనిఖీలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 28 డిసెంబర్ 04 వరకు జిల్లాలో గల అన్ని స్కూలు బస్సులను తనిఖీ చేయడం జరుగుతుందని ఉప రవాణా కమిషనర్ ఎం.వీర్రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ తనిఖీల లో ప్రధానంగా సేఫ్టీ పరమైన అంశాలైన అగ్నిమాపక పరికరాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్, స్పీడ్ గవర్నర్లు మరియు వాటి పనితీరుల పట్ల సమగ్రంగా తనిఖీ చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## విజయనగరం శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తాత్కాలిక రిజిస్ట్రార్‌గా డాక్టర్ జి.పి. దినేష్ నియామకం



నియామకపత్రం అందుకుంటున్న జి.పి. దినేష్

బళ్లారి, నవంబర్ 27 ప్రభాతవార్త:

విజయనగరం శ్రీ కృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయం తాత్కా లిక రిజిస్ట్రార్‌గా మేనేజ్‌మెంట్ సైన్సెస్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ జి.పి. దినేష్ నియమి తులయ్యా రు, రిజిస్ట్రార్‌గా ఉన్న నాగరాజు.సి. బది లీ స్థానంలో బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. విశ్వవిద్యాలయ ఉపకుల పతి ప్రొఫెసర్ ఎం.మునిరాజు తాత్కాలిక రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ జి.పి. దినేష్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## గంగలకుంటలో ఎన్ఎస్ఎస్ ఉచిత దంత వైద్య శిబిరం




ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

124 మందికి పరీక్షలు.. పాల్గొన్న వైద్య నిపుణులు డా. సందీప్, డా.రాణి సంయుక్త, అనంతపురం ఎన్ఎస్ఎస్ యూ నిట్2 ఆధ్వర్యంలో దత్తత గ్రామ మైన గంగలకుంటలో జరుగు తున్న ప్రత్యేక శిబిరంలో భాగ ంగా గురువారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్మైల్ బ్రైట్ లివ్ బ్రైట్‌ఖి అనే నినాదంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిబిరానికి ప్రముఖ దంత వైద్య నిపుణులు డా.సం దీప్ చిలమకూరి, డా.రాణి సంయుక్త హాజరయ్యారు. గ్రామంలోని ప్రజలకు, విద్యార్థులకు దంత సమస్యలపై పరీక్షలు నిర్వహించి, తీసుకో వాల్సి న జాగ్రత్త లను వివరించారు. ఈ క్యాంప్‌లో మొత్తం 124 మంది గ్రామస్తులు, విద్యార్థులు పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె.భార్గవి. జి.రేష్మ పర్యవేక్షణలో జరిగింది. ఇందులో మొత్తం 50 మంది వాలంటీర్లు (30 మంది బాలికలు, 20 మంది బాలురు) చురుగ్గా పాల్గొన్నారు. వృద్ధులను, విద్యార్థులను వైద్యుల వద్దకు తీసుకువెళ్లడంలో వాలంటీర్లు చేసిన సేవలను గ్రామస్తులు, వైద్యులు అభినందించారు.

## పీఏబీఆర్ నుండి ఒక స్పిల్‌వే గేట్ ద్వారా 400 క్యూసెక్కుల నీటి విడుదల

### - డ్యాంలోకి 700 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, 5.386 టీఎంసీల నీటి నిలువ



పీఏబీఆర్ నుండి ఒక స్పిల్‌వే గేటు ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, నవంబరు 27 ప్రభాతవార్త

డాక్టర్ కె.ఎస్.పెన్నఅహోబిళం బాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి ఒక స్పిల్‌వే గేటు ద్వారా దిగువకు 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగు తోందని డ్యాం సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సుధాకర్‌రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శశిరేఖ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.వెంకటరమణ గురువారం తెలిపారు. డ్యాంలోకి ఇన్‌ఫ్లో తగ్గడంతో ఈనెల 1వ తేదీ నుండి స్పిల్‌వే గేట్లను మూసివేసి దిగువకు నీటి విడుదలను నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో డ్యాంలోకి నీటి చేరిన పెరిగిన క్రమంలో డ్యాం భద్రత దృష్ట్యా అధికారులు దిగువన ఎంపీఆర్‌కు నీటిని విడుదలచేసి పర్యవేక్షించారు. డ్యాం పూర్తీ నీటి నిలువ సామర్థ్యం 11.000 టీఎంసీలు (443 మీటర్లు) కాగా ప్రస్తుతం డ్యాంలో 5.386 టీఎంసీలు (435.800 మీటర్లు) నీరు నిలువ ఉందని తెలిపారు. డ్యాంలోకి 700 క్యూసెక్కుల నీరు వస్తుండగా హెచ్ఎల్‌సీ లింక్ ఛానల్ ద్వారా 40 క్యూసెక్కులు, హంద్రీనీవా ద్వారా 660 క్యూసెక్కులు వస్తోందన్నారు. అవుట్ ఫ్లో 460 క్యూసెక్కులు ఉండగా కుడి కాలువ ద్వారా 35 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తికి 345 క్యూసెక్కులు, తాగునీటికై 55 క్యూసెక్కులు, ఎవాబిరేటింగ్, గ్యాలరీ ద్వారా 25 క్యూసెక్కులు ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఈలు ముత్యాలప్ప, గంగమ్మ, లక్ష్మీదేవి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ పోటీలలో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు

### - ఇప్పి విభాగంలో జాతీయ జట్టుకు ఎంపికైన రియాన్ సూరజ్‌లు



క్రీడా కారులను అభినందిస్తున్న ఎస్‌జిఎఫ్ కార్యదర్శిలు

అనంతపురం సిటీ, నవంబర్ 27 ప్రభాతవార్త

సూ ్కల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీలలో జిల్లా క్రీడా కారులు సత్తా చాటుతున్నారు. కోన సీమ జిల్లాలో జరిగిన అండర్-17 బాల బాలికల విభాగంలో ఫెన్సింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారులు ప్రతిభను కనబ ర్చి పతకాలను సాధించారు. అదే విధంగా అండర -17 బాలుర ఇప్పి విభాగంలో రినా , సూరజ్‌లు ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్స్ సాధించడం తోపాటు జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. అదే విధంగా గౌతం, కార్తిక్‌లు సిల్వర్ మెడల్ సాధించారు.

సబేర్ బాలుర విభాగంలో చరణ్, దర్శన్, హర్ష వర్ధన్, వసంతులు బ్రౌంజ్ మెడల్ సాధించారు. బాలికల విభాగంలో సబేర్ విభాగంలో నందిని, అంకిత, విజయలక్ష్మి, నోందినిలు, ఫాయిల్ విభాగంలో వందన, మనోజ్ఞ, మానస, సురేఖలు బ్రౌంజ్ మెడల్స్‌ను సాధించారు. పథ కాలు సాధించిన విజేతలను ఎస్‌జిఎఫ్ కార్యదర్శిలు శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, శకుంతల, సుహాసినిలు అభినందించారు.

## బాల్య వివాహాలు నిర్మూలించాలంటే బాలికల అవగాహనతోనే సాధ్యం

### - మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ డా.బిఆర్.శ్రీదేవి



మాట్లాడుతున్న మిషన్ కోఆర్డినేటర్ డా.బిఆర్.శ్రీదేవి



మాట్లాడుతున్న చైల్డ్ హెల్ప్‌లైన్ జిల్లా సమన్వయ కర్త కృష్ణమాచారి



అవగాహన సదస్సుకు హాజరైన కెజిబివి విద్యార్థినీలు

శింగనమల, నవంబర్ 27 ప్రభాతవార్త

బాల్య వివాహాలు నిర్మూలిం చాలంటే బాలికల అవగాహన తోనే సాధ్యమని మహిళా శిశు సంక్షేమశాఖ మిషన్ కోఆర్డినేటర్ డా.బిఆర్ .శ్రీదేవి జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వ ర్యంలో బాలికల రక్షణ, విద్య, చట్టపరమైన అవగాహన పెంపును లక్ష్యంగా నిర్వహిస్తున్న 15 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శిక్షణ కార్యక్రమం నినిర్వహించారు. జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు డైరెక్టర్ ఈ.అరు ణకుమారరి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమశాఖ కోఆర్డినేటర్ బిఆర్.శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం జిల్లాలోని 32 కెజిబివి పాఠశాలలో చదువుతున్న వేలాది మంది బాలికలకు బాల్య వివాహాలపైన అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమన్నారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 12వ తేది వరకు జిల్లాలో ప్రతి రోజు రెండు కెజిబివిలలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలి పారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా బాలికలలో చట్టాలు, రక్షణ వ్యవస్థలు, హక్కులపై చైతన్యం పెంచడం మాధ్యేయం. మీరు సురక్షితంగా ఉండటమే కాదు, మీ చుట్టు ఉన్నవారినికూడా రక్షించగలిగే శక్తి మీలో ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్యం అనంతపురం జిల్లాను బాల్య వివాహాలు లేని జిల్లాగా రూపొంది ంచడం, దీనిని ప్రతిశాఖ, పాఠశాలలు, ఉపాధ్యాయులు, గ్రామస్థా యి కమిటీలు, మరీ ముఖ్యంగా బాలికలు కలిసి ముందుకు రావాలని పేర్కొన్నారు.

**జిల్లా సమన్వయ కర్త చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కృష్ణమాచారి :** మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సమగ్ర శిక్షవారి సహకారంతో అన్ని కెజిబి విలలో ఈ శిక్షణ కార్యాక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చైల్డ్ హెల్ప్‌లైన్ జిల్లా సమన్వయ కర్త కృష్ణమాచారి పేర్కొన్నారు. ప్రతిబాలికకు బాల్య వివాహాలు, వాటి పరిమాణాలు ఫోక్సో యాక్ట్-2012 బాల్య వివాహాల నిరోధక చట్టం 2006, ఆంధ్రప్రదేశ్ మెడల్స్ రూల్స్ 2023, సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ దత్తత ప్రక్రియ, మిషన్ వవాత్సల్య, మిషన్ శక్తి, వన్‌స్టాప్ సెంటర్ సేవలు తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా బాలికల ప్రతిభను వెలికి తీయడానికి నిర్వహించడానికి నిర్వహించిన పాటలపోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎస్ఐ విజయ్‌కుమార్.. మాట్లాడుతూ.. బాలికలు ఆన్‌లైన్ గేమ్స్, ప్రమాదకర సోషల్ మీడియా కార్యకలాపాలకు దూరంగా ఉండాలి, ఎటువంటి ఆన్‌లైన్, ఆఫ్ లైన్ వేదింపులు ఎదురైనా వెంటనే 112-100 లేక 1098 నెంబర్లకు కాల్ చేసి పోలీసుశాఖను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ గీతారాణి, సూపర్‌వైజర్ కల్పన, చైల్డ్ లైన్ కేస్ వర్కర్ నిర్మల, కెజిబివి బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సివిల్స్ (ప్రిలిమనరీ, మెయిన్స్) పరీక్షలకు ఉచిత శిక్షణ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విజయవాడ సంచాలకుల వారి ఆదేశాల మేరకు యూ.పి.యస్.సి. నిర్వహించే సివిల్స్ ప్రిలిమనరీ, మెయిన్స్ పరీక్షలకు అర్హత గల అనంతపురము జిల్లా వాసులకు వెనుకబడిన తరగతులు (బి.సి), షెడ్యూల్డ్ కులాలు (యస్.సి), షెడ్యూల్డ్ తెగలకు (యస్.టి) చెందిన అభ్యర్థులకు విజయవాడలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ బి.సి. స్టడీసర్కిల్, అనంతపురము సంచాలకులు కుష్బూ కొఠారి తెలిపారు. దరఖాస్తులు స్వీకరణ గడువు ఈ నెల 25వ తేదీ నుండి డిసెంబరు 3వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు డిసెంబరు 3వ తేదీలోపు బి.సి. స్టడీ సర్కిల్ అనంతపురము కార్యాలయములో దరఖాస్తులు ఇవ్వాలని పేర్కొన్నారు.

## విద్యార్థులలో పరిశ్రమ అవసరాలపై అవగాహన కల్పించాలి!



ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

రాప్తాడు, నవంబర్ 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని హంపా పురం సమీపనఉన్న శ్రీ వెంకటే శ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాల జీలో మిట్సుబా కంపెనీ ప్లేస్‌మె ంట్ డ్రైవ్ ఉత్సాహ భరితంగా నిర్వహించారు. కార్యక్రమానికి కరస్పాండెంట్ వి.బీ.ఆర్.శర్మ, చైర్మన్ బీ.వి.కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్ర రెడ్డి, ఎం.డి.వెన్నెపూస రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.టి.విష్ణు వర్ధన్ పాల్గొన్నారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జె.రవికిశోర్, హేమసాగర్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ.. ప్లేస్మెంట్ డ్రైవ్ లో ఈసిఈ విభాగానికి చెందిన 27 మంది విద్యార్థులు ఎంపికై కళాశాల ప్రతిష్టను పెంచాయని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల్లో పరిశ్రమ అవసరాలపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి ప్లేస్‌మెంట్ కార్యక్రమాలు ఎంతగానో సహాయపడతాయని పేర్కొన్నారు. ఇది విద్యార్థుల కెరీర్‌లో చిరస్థాయిగా నిలిచే మైలురాయి” అని అభిప్రాయపడ్డారు.

## ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే

### .. ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ లక్ష్యం



హెచ్.గిరిధర్ రెడ్డి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జూమ్ మీటింగ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్.గిరిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. ఓబుళపతి హాజరై మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుంది అని తెలిపారు. ఉపాధ్యాయుల సరెండర్ లీవ్, పిఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, డిఎ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా సింహాద్రి, రాష్ట్ర కోశాధికారి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, మల్లయ్య ఆదినారాయణస్వామి రాష్ట్ర కార్యదర్శులు అల్తాఫ్ హుస్సేన్, డాక్టర్ వెంక టరెడ్డి, కిషోర్ కుమార్, హనుమంతురావు, అనంతపురం జిల్లా అధ్యక్షుడు కె.వీరాంజనేయు లు, జిల్లా ప్రధాన కార్యదర్శి త్యాగరాజు నాయక్, జిల్లా కోశా ధికారి లక్ష్మణ్‌రావు, జిల్లా నాయకులు త్రినాథ్ రావు, రియాజ్ అహ్మద్, చక్రీధర్ తదితరులు పాల్గొని సుధీర్ఘంగా చర్చించారు.

ఉపాధ్యాయుల సమస్య లను వెంటనే పరిష్క రించాలని లేనిచో మాతో కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ పోరాట కార్యాచరణ ప్రకటిస్తామని రాష్ట్ర కమిటీ తీర్మానించింది.

## ఇటికలపల్లి ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో నాల్గవ రోజు సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమం




ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజ్, అనంతపురం ఎన్ఎస్ఎస్ యూ నిట్-1 ఆధ్వర్యంలో నిర్వహి స్తు న్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నాలుగవ రోజు గురువారం ఇటిక లపల్లి దత్తత గ్రామంలో విజయ వంతంగా పూర్తయ్యాయి. సైబర్ సెక్యూరిటీ అవగాహనకు కేటాయి ంచారు.

ఈ కార్యక్రమా న్ని ఎన్ఎస్ ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం. బాబా ఫక్రుద్దీన్, అధ్యాపకులు డాక్టర్ కె.పీ. వెంకటేశ్వ రరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కొందప్ప ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కోసం సైబర్ భద్రత, ఆన్‌లైన్ సెక్యూరిటీపై ప్రత్యేక సెమినార్ నిర్వహిం చారు. కార్యక్రమాన్ని ఉపయోగకరంగా భావించిన గ్రామ ప్రజలు ఎన్ఎస్ఎస్ వాల ంటీర్ల కృషిని ప్రశంసించారు. సైబర్ భద్రత- అవగాహన-రక్షణ అనే సందేశంతో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నాలుగో రోజు కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.

## సిపిఐ శత వసంతాల వేడుకలను ఘనంగా జరుపుకుందాం

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ పిలుపునిచ్చారు



మాట్లడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్

బుక్కరాయసముద్రం, నవంబర్ 27 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంతాల వేడుకలను ఘనంగా జరుపుకుందామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ పిలుపు నిచ్చారు .గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వాల్మీకి కళ్యాణ మండపంలో సిపిఐ శింగనమల నియోజకవర్గం జనరకల్ బాడి మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్,జిల్లా సహాయకార్యదర్శి రాజారెడ్డి,సి.మల్లికార్జున తోపాటు నియోజకవర్గం కార్యదర్శి టి.నారాయణస్వామి,సహాయ కార్యదర్శి చిన్నప్పయాదవ్ పాల్గొన్నారు.ఈ సమావేశం సిపిఐ బుక్కరాయసముద్రం మండల బండి రామక్రిష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లడుతూ భూమికోసం,భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికై నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మొట్టమొదటగా పోరాటం చేసింది సిపిఐ,లక్షల ఎకరాల్లో భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలదే నిత్యం కార్మిక విద్యార్థి యువజన రైతు మహిళా తదితిర ప్రజా సంఘాల నిర్మించి వెట్టి చాకిరీ నిర్మూలనకొరకు కార్మికులకు కర్షకుల కోసం దోపిడి నుండి విముక్తి చేయడా నకి రాజీలేని పోరాటాలు చేయడంలో సిపిఐ ముఖ్య పాత్ర వహించిం ది.ఈ శతాబ్ది కాలంలో త్యాగాలు ఎన్నో విజయాలను సాధించిన చరిత్ర భారతదేశ చరిత్రలో సిపిఐ కి తనకంటూ ఒక ప్రత్యేకస్థానం సంపాదిం చుకుంద న్నారు.స్వాతంత్రం కంటే మునుపు పోరాటంలో గాని స్వాతంత్ర వచ్చిన ప్రజాపోరాటంలో సిపిఐ ఎర్రజెండానే ముందు భాగంలో ఉన్నది. డిశంబర్ 10న అనంతపురంలోని లలితకళా పరిషత్ యందు యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన కార్యక్ర మానికి పెద్దఎత్తున సిపిఐ శ్రేణులు ఆత్మీయులు తరలిరావాలని పిలుపుని చ్చారు. డిశంబర్ 26న ఖమ్మంలో జరిగే శత వసంతాల ఉత్సవాలకు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కార్యదర్శిలు పెద్దయ్య, మధుయాదవ్, గంగాధర, నాయకులు రామాంజినేయులు, ఆనందు, విటీ రామాం జినేయులు, లక్ష్మిదేవి, లలితమ్మ, వెంకటరాముడు, చిన్నతిరు పత య్య తదితిరులు పాల్గొన్నారు.

## నేడు బి.కె.యస్ లో శైలజనాథ్ పర్యటన

బుక్కరాయసముద్రం నవంబర్ 27 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ బుక్కరాయసముద్రం మండలంలో పర్యటించనున్నట్లు వైసీపీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగ ఆయన పర్యటన వివరాలు తెలియజేస్తు ఉదయం 10 గ్టలకు మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్బంగ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించనున్నారు.అనంతరం మండలంలోని అరటితోటల రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహిం చనున్నారు.11 గంటలకు నీలారెడ్డిపల్లి,12 గంటలకు చెదుళ్ళ గ్రామాల్లోని అరటి తోటల్లో పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకోనున్నారు.ఈ కార్యక్రమానికి వైసీపీ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.